REGD: NO. H. 18

విడిప్రతి 0-20 న. పై.

10-4-64 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 15

'జమీన్ రైతు'కు కామరాజ్ శుభాకాంక్షలు


జమీన్ రైతు
కామరాజుగారూ! స్వాగతం, సుస్వాగతం!

నెల్లూరుకు వచ్చుచుండిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజును మా గూడూరు విలేఖరి అక్కడ కలుసుకొని వారికి స్వాగతవచనాలు పలికిన 3-4-64 'జమీన్ రైతు'ను వారికిచ్చి వివరించగా, వారు 'జమీన్ రైతు'కు ఇంగ్లీషులో 'My best wishes to Zamin Ryot' అని వ్రాసి, ఆ సంచిక మొదటి పుటలోని వారి చిత్రంపై సంతకం చేశారు. వారి సంతకంతో కూడిన ఆ సంచిక మొదటిపుట ప్రతిరూపమే పై చిత్రం.

ఒకచిన్న కాంగ్రెస్ జాతర

# నాయకులు, మంత్రులతో జనార్ణవమైన నెల్లూరు

3 తేది నెల్లూరు కార్పొరేషన్ సూర్పి అప్పటంగా పోల్చవలసివస్తే జాతర అన వలసివుంటుంది. జాతర అనేది శక్తి పూజా సనకు పుట్టినిల్లు చేసే అయినా, గందర గోళంగావుండేవేడుకను జాతర అనడం పరిపాటి. జాతర అనేపదాన్ని పాఠకులు ఈపుట్టినిల్లుతోనే స్వీకరించవలెనని మనవి. వయ్య – సత్యనారాయణరాజు గార్లకు ఇలాంటి వేడుకనే జరిపింది. మొన్న 8 వ తేది మూడవది. అయితే ఇది మొదటి రెంటి కంటే అపూర్వమైనది, అనితరసాధ్యమైనది. వతాకస్థాయినందుకున్న, ఎదురులేని పి. సి. వర్గవలనుయిడికి యిది ప్రత్యక్షనిదర్శనంగా నిలచింది. కాని క్రమంలో, కమ్మలవండువుకూర్చింది. అట్లనే మామూలుగా జీపుల్లో, కారుల్లో అనేకులయ్యేనాయకులు ఈసారి వెంకటగిరి రాజాగారి కోదిని అలంకరించారు. అదేవిధంగా ఒకరిద్దరు మంత్రులకు మాత్రం పరిమితమైవుండిన ఈ సత్కారావకాశం, ఈసారి భారత-రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులకు, ఎక్కువమంది మంత్రులకు విస్తరించింది. ఇక జనం గత రెండుపర్యాయాలుకలిసి వచ్చిన దానికంటే రెండుమూడురెట్లుగా – శ్రీ నీలం సంజీవరెడ్డిముఖతాఅయితే లక్ష మంది-వచ్చారు. ఇవన్నీ ఈసారి వేడుకవిశిష్టతలు. కాని మాతంగిచిందు, బొట్టబొమ్మల

—కొరవ 7-వ పేజీలో



నెల్లూరు రైల్వేస్టేషనులో శ్రీ కామరాజుకు స్వాగతమిచ్చిన నాయకులు.
(ఫోటో : ఎతిరాజ్)

ఇంతటి పెద్దఎత్తున గాకపోయినా, ఇలాంటి వైభవాలు నెల్లూరుకు క్రొత్తగాదు. శ్రీ పి. సి. మంత్రిగాకముందు శ్రీయుతులు సంజీవరెడ్డి-సత్యనారాయణరాజు-బ్రహ్మానందరెడ్డి త్రయానికి ఇలాంటి స్వాగతసత్కారాలేజరిపింది పి. సి. వర్గం. అట్లనే శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రిగా వున్నపుడుజిల్లాలోగల పి.సి.ప్రతివర్గంమొదటి దానికిపోటీగా మరికొంత భారీఎత్తున సంజీ వ్యయంలో, స్థాయిలో ఇది మొదటిరెంటిని తలదన్నినదయినా, వీర్వాల్లలో నవ్యత కానరాకపోవడం లోపంగాతోచింది.

గతంలో ఇంత భారీఎత్తున రజువ పందిళ్లనిర్మాణం జరుగలేదు; విద్యుదలంకరణలు అమరలేదు; ఇంత రమ్యంగాతీర్చి దిద్దబడలేదు. వైశాల్యంలో, అలంకరణలో గాంధీవిగ్రహంవద్ద నిర్మింపబడిన పందిలి యేర్పాట్లన్నిటిలో మొదటిదిగానిల్చింది,



ఊరేగింపు రథంపై హాయిగా నాయకులు (ఫోటో : మినర్వా స్టూడియో)

# అసమర్థనీయము, అవినీతిమయమైన ఆంధ్రరాజధాని పౌరపాలన

ఆంధ్రప్రదేశ్‌లో మునిసిపల్ రాజకీయాలు నానాటికీ దిగజారి ప్రజలకు విసుగును కలిస్తున్నాయి. గతవారం హైదరాబాదు కార్పొరేషను స్థాయి సంఘంలో జరిగిన పుదంతాలు కార్పొరేషనుకు కానీ, రాష్ట్రరాజధానికి కానీ, పరిపాలనచేస్తున్న కాంగ్రెసుపార్టీకానీ మర్యాదకరంగా లేవు.

స్థాయీసంఘ సమావేశంలో ఒక మాజీ మేయరు పైళ్ళను, కాగితాలను, మునిసిపల్ కమీషనరు, చీఫ్ ఎకౌంట్సు ఆఫీసరు మొహాన విసిరికొట్టి వాళ్ళను నానా దుర్భాషలాడారు. దీనికి ఫలితంగా కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది ఏప్రెలు ఒకటి, రెండు తేదులలో ఆఫీసులకు హాజరైనా పనిచేయ నిరాకరించారు. నెల జీతాలుకూడా తీసుకోకుండా తమ అసమ్మతిని తెలియజేశారు. చివరికి మేయరు శ్రీ బనారసీలాల్‌గుప్త జోక్యంతోను, ఇలాంటి సిరసించదగిన చర్యలు మళ్ళీ జరగవని హామీ యివ్వడంతోను పరిస్థితి చక్కబడింది.

కొద్దిప్రవర్తన రాజధాని పురపాలక సభ్యులకు పరిపాటైపోయింది. గందరగోళం, ఒక క్రమశిక్షణ, పద్ధతిలేకుండా ఒకరినొకరు దూషించుకొనడం లేని సమావేశం అంటూ వుండదు. ఇలాంటి (దుష్) ప్రవర్తన హెచ్చుగా కాంగ్రెసు సభ్యులలోనే కనిపిస్తుంది. మొత్తం 100 గురు సభ్యులలో, 70 దాకా కాంగ్రెసువారులే. ఈ సభ్యుల్లో నాలుగు ముఠాలు వున్నాయి. ఈ నాలుగు ముఠా లకు యిద్దరు స్థానిక మంత్రులు, ప్రదేశ కాంగ్రెసు వుపాధ్యక్షుడు వి. బి. రాజు గారు, రాష్ట్ర ఎలెక్ట్రిసిటీబోర్డు ఛేర్మన్ జె. వి. నరసింహారావుగారూ నాయకులు. మేయరు, డిప్యూటీమేయరు, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఎన్నికల దగ్గరనుంచి, ప్



హైదరాబాదును సుందర నగరంగా రూపొందించాలని వుద్యోక్తున్న మునిసిపల్ మంత్రి శ్రీ అల్లపాటి వెంకటరామయ్య

ప్రధానమైన పతకంపై నిర్ణయం జరగాలన్నా, ముందు ఈ నలుగురు నాయకుల మధ్య ఒప్పందం కుదరాలి. ఒప్పందం కుదరకపోతే కీచులాటలు, పిచ్చిపనులు చూపించుకోవడం, కార్పొరేషను మీటింగును రణరంగంగా మార్చడం జాంతిప జరిగిపోతూవుంటాయి. పైన ఈ నాయకు లున్నా, అసలు పురపాలక సభ్యులు పుర పాలకు వ్యవహారాలపరకు స్వతంత్రంగా స్థానిక పాలకుల్లాగా యథేచ్ఛగా ప్రవర్తిస్తారు. వీరిని సంతృప్తిపరచనిదే, వీరిలో కొత్త కొళాయిలుగాని వీధి దీపాలుగాని పడవు. ఇల్లు కట్టుకొనడానికి అనుమతులు, త్రైనేజీ కనెక్షనులాంటివి లభించవు. రోడ్ల మరమ్మతులు, టాంకీలు వేయడం మొదలైనవాటికి కాంట్రాక్టులు కావాలంటే కార్పొరేషన్ వర్క్సు కమిటీ సభ్యుల ఆదరణ ముందుపొందాలి. వీరికి తృప్తికలుగక పోతే ఫైసలకం మంజూరుకాదు. ఎన్ని ఏళ్ళయినా ఎంత అవసరమైన పని అయినా జరగదు.

ఇటీవల రాష్ట్రప్రభుత్వం రాజధాని నగరాన్ని సుందరీకరణం చేయడానికి, కొత్త పార్కులు, రోడ్లు వేయడానికి 20 లక్షలు కార్పొరేషనుకు ఇచ్చింది. రెండేళ్ల దాటావు గడిచింది. ఉసిగి, చివరికి సిందు అద్దు పెద్దారా లేక పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ద్వారా పనులు చేయించమంటారా అని ప్రభుత్వం నోటీసు ఇవ్వవలసివచ్చింది.

ఒక ఐదారు సంవత్సరాల నుంచి హైదరాబాదు కార్పొరేషనులో ఒక విచిత్రమైన సత్యవరాయణం యేర్పడి పోయింది. ప్రతి వార్డుకు అభివృద్ధి కోసమని కొంతనిధిని కార్పొరేషన కేటాయించడం, ఈ ద్రవ్య వినియోగం, ఆయా వార్డుల ప్రతినిధి ఇష్టానుసారం జరిపించడం ఈ సాంప్రదాయం. దీనితో ప్రతినిధిగాయుంటున్న వీధిలో సిమెంటురోడ్లు, పార్కు మొదలైన

—కొరవ 7-వ పేజీలో

